# News Item in Various News Papers on 17-12-2016

## In Namaste Telangana :

### రోడ్ల అభివృద్ధిపై సర్కార్ ప్రత్యేక దృష్టి

**ఐఆర్సీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌చంద్ర**



**శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్‌లో ఐఆర్సీ టెక్నికల్ సెషన్స్‌ను ప్రారంభిస్తున్న సీఎస్ ప్రదీప్‌చంద్ర**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రోడ్ల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌చంద్ర అన్నారు. రాష్ట్ర ఆదాయంలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. శుక్రవారం హైటెక్స్‌లో ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ (ఐఆర్సీ) టెక్నికల్ సెషన్స్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా 5,256 కిలోమీటర్ల మేర ఉన్న జాతీయ రహదారుల విస్తరణకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఐఆర్సీలో వివిధ రంగాల నిపుణులు వెల్లడించే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ప్రమాద రహిత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామని ఐఆర్సీ అధ్యక్షుడు ఎస్ఎస్ పోల్వార్ అన్నారు. రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం, వంతెనలు, భవనాల పురోగతిపై ఆర్అండ్‌బీ ఈఎన్సీ గణపతిరెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర రోడ్లపై ఈఎన్సీ రవీందర్‌రావు నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో టీఆర్ అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీల్‌శర్మ, ఆర్ అండ్ బీ అడ్మిన్ ఈఎన్సీ భిక్షపతి, పలు రాష్ట్రాల ఇంజినీర్లు, ఐఆర్సీ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ Sat, 17 December 2016
epaper.namasthetelangaana.com//c/15423950

## In EENADU :

### రహదారులతోనే గ్రామాల అభివృద్ధి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌చంద్ర**

**ఈనాడు, హైదరాబాద్:** రహదారులను పూర్తిస్థాయిలో నిర్మిస్తేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిపథంలో నడుస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌చంద్ర పేర్కొన్నారు. హైటెక్స్‌లో జరుగుతున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) సదస్సులో శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. 'రహదారులు దేశ ప్రగతిని ప్రతిబింబిస్తాయి. వాటిని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్మించడం సవాలుతో కూడిన పని. తక్కువ ధరతో, వేగంగా, నాణ్యంగా నిర్మించగల పర్యావరణహిత రహదారులు రావాలి. అప్పుడే విద్య, ఆరోగ్యం, వ్యాపారపరమైన ప్రయోజనాలను అందుకోగలం. మంచి రహదారులు వేశామన్న సంతృప్తి కోసం అధికారులు ప్రయత్నించాలి" అని ఆయన ఆకాంక్షించారు.